# మహారాష్ట్ర శైక్షణిక పరిశోధన మరియు ప్రశిక్షణ పరిషద్, మహారాష్ట్ర, పుణె

## నిపుణ్ భారత్ అధ్యయన అభ్యాస సర్వేక్షణ

## విషయం : ప్రథమ భాష (తెలుగు) – తరగతి : మూడవది

**అధ్యయన ఫలితం నం. 1 :** కథ, కవిత లేదా సంభాషణాత్మక పరిచ్ఛేదంలోని ఘటన మరియు పాత్రలకు సంబంధించినవి చెప్పును.

**ఉపాధ్యాయులకు సూచనలు :**

- ఉపాధ్యాయులు కవితను/పాటను ఆరోహ–అవరోహణయుక్తంగా పాడి విద్యార్థులకు వినిపించాలి.
- కవితను/పాటను పాడుటకు ముందు పరిచ్ఛేదం/సంభాషణను శ్రద్ధగా వినండి. దానిపై ఆధారపడిన ప్రశ్నలు విచారించబడుతాయని విద్యార్థులకు సూచనలివ్వవలెను.
- ప్రతి విద్యార్థికి వ్యక్తిగతంగా కవితను/పాటను పాడి వినిపించాలి. ఆ తర్వాత ఆ కవితపై/పాటపై ఆధారపడిన ఇచ్చిన ప్రశ్నలను విచారించవలెను.
- ఒక ప్రశ్నకు జవాబు ఇవ్వడానికి విద్యార్థికి 10 సకెనుల సమయం ఇవ్వవలెను. ఒకవేళ ఎవరేని విద్యార్థి జవాబును 10 సెకనులలో ఇవ్వలేకపోతే అతనిని తదుపరి ప్రశ్నను విచారించవలెను.

**పఠన పరిచ్ఛేదం :**

| | | |
|---|---|---|
| నాన్న | : | అరే, గణేశ్ నేను బజారుకు వెళ్తున్నాను, ఏమైనా తేవాలా? |
| గణేశ్ | : | నాకు ఒక నీలి రంగు పెన్ను తీసుకురా. |
| అమ్మ | : | చక్కెర మరియు రవ్వ కూడా తీసుకురా. |
| నీలం | : | నాన్న నాకు రెండు నోటుబుక్కులు తీసుకురా. |
| నాన్న | : | సరే! నీలం నీవు నాతో బజారుకు వస్తావా? |
| నీలం | : | రాను నాన్న! నేను చదువుకోవాలి, రేపు మాకు పరీక్ష ఉంది. |
| నాన్న | : | సరే, నేనే వెళ్ళొస్తా. |
| గణేశ్ | : | అమ్మా.... ఈ రోజు నాకు నచ్చిన పదార్థం చేస్తావు కదూ? |
| అమ్మ | : | అవును.... ఇదిగో నెయ్యికూడా తీసుకరా. |
| నాన్న | : | సరే, తెస్తాను. |

| ప్రశ్నలు | జవాబు |
|---|---|
| 1) ఎవరు బజారుకు వెళ్ళున్నారు? | నాన్న |
| 2) ప్రస్తుత సంభాషణ ఎంతమంది మధ్యలో జరిగినది? | నలుగురు |
| 3) నీలం నాన్నకు బజారు నుంచి ఏమి తెమ్మని చెప్పెను? | రెండు నోటు బుక్కులు |
| 4) అమ్మ చక్కెర మరియు రవ్వ తీసుకోరమ్మని ఎందుకు చెప్పింది? | అమ్మ 'శిర' తయారు చేసేది ఉంది. |
| 5) నీలం నాన్నతోటి బజారుకు ఎందుకు వెళ్ళలేదు. | ఆమెకు పరీక్ష ఉండెను. ఆమె చదువు కోవాలి కాబట్టి... |

**మూల్యాంకన రుబ్రిక్ :**

| ప్రమాణాలు | శ్రేణి |
|---|---|
| ఆశయాను సారం 4–5 ప్రశ్నలకు సరైన జవాబులు చెప్పును. | 3 |
| ఆశయాను సారం 2–3 ప్రశ్నలకు సరైన జవాబులు చెప్పును. | 2 |
| ఆశయాను సారం ఒక ప్రశ్నకు సరైన జవాబు చెప్పును. | 1 |
| ఏ ఒక్క ప్రశ్నకు సరైన జవాబు చెప్పలేక పోయెను. | 0 |

**అధ్యయన ఫలితం నం. 2 :** తన భాషలో తన భాషాశైలినుపయోగించి కథ చెప్పును లేదా కవితను లయబద్ధంగా పాడును.

**ఉపాధ్యాయులకు సూచనలు :**

- ఉపాధ్యాయులు విద్యార్థులకు వారు చదివిన లేదా విన్న కథను గుర్తుకు తెచ్చుకొమ్మని చెప్పవలెను.
- కథను గుర్తుకు తెచ్చుకొనుటకు 20 సెకనుల సమయం ఇవ్వండి. సంప్రదాయకమైన కథల్లోని పేర్లు చెప్పి వారు గుర్తుతెచ్చుకొనుటకు సహాయం చేయవలెను.
- ఆ తర్వాత వారిని కథను చెప్పమనండి. చదివినది లేదా విన్న ఏదేని ఒక కథను చెప్పమనండి.
- కథ చెప్పుటకు రెండు నిమిషాలు సమయం ఇవ్వండి.

**మూల్యాంకన రుబ్రిక్ :**

| ప్రమాణాలు | శ్రేణి |
|---|---|
| ఆశయానుసారం ప్రారంభం, మధ్య మరియు ముగింపు ఈ క్రమంలో 10-12 వాక్యాల కథ చెప్పును. | 3 |
| ఆశయానుసారం ప్రారంభం, మధ్య మరియు ముగింపు ఈ క్రమంలో 6-9 వాక్యాల కథ చెప్పుటకు ప్రయత్నించును. | 2 |
| ఆశయానుసారం 4-5 వాక్యాల చెప్పును. | 1 |
| ఒకే వాక్యం చెప్పును లేదా ఏమియు చెప్పలేక పోవును. | 0 |

**అధ్యయన ఫలితం నం. 3 :** తెలిసిన లేక తెలియని పరిచ్ఛేదమును చదువును. దానిని గురించి చెప్పును. ఉదా. పరిచ్ఛేదానికి సంబంధించిన చిత్రాలు, ధ్వని, చిహ్నాలు, మొ॥ వాటి వివరాలను బట్టి పరిచ్ఛేదమును అర్థం చేసుకొనుటకు ప్రయత్నించును.

**ఉపాధ్యాయులకు సూచనలు :**

- ఉపాధ్యాయులు పరిచ్ఛేదమునకు సంబంధించిన కార్డుషీటును చదువుటకు విద్యార్థులకు ఇవ్వవలెను.
- జాగ్రత్తగా పరిచ్ఛేదమును చదువమని విద్యార్థులకు చెప్పండి, పరిచ్ఛేదం చదివిన తర్వాత దానిపై ఆధారపడిన ప్రశ్నలు విచారించబడుతాయని తెలుపండి.
- విద్యార్థులు ఏదేని ఒక పదాన్ని చదువుటకు 5 సెకనుల కంటే ఎక్కువ సమయం తీసుకొంటే వారికి ఆ తదుపరి పదం చదువమని చెప్పండి.

**చిహ్న-సంకేతాలు :**

1) ఏదేని పదం చదువని యెడల లేదా తప్పుగా చదివితే (/) ఈ చిహ్న సంకేతాన్ని పెట్టండి.
2) పదాన్ని సరిగా చదివిన యెడల లేదా తామె సరిదిద్దుకొని పదాలను చదివితే (∅) ఈ చిహ్న సంకేతాన్ని పెట్టండి.

**పఠన పరిచ్ఛేదం :**

రూపేశ్ వాళ్ళు విహారయాత్రకై రాణీబగీచకు వెళ్ళారు. ఆ ఉద్యానవనంలో జారుడుబల్ల, ఉయ్యాల ఉండెను. వివిధ పండ్ల, పూల చెట్లు ఉండెను. రూపేశ్ పూలు తెంపుటకు చేయి పెట్టాడు. కాని వెంటనే రూపేశ్‌కు ఉద్యానవనంలోకి ప్రవేశించుటకు ముందు ఉపాధ్యాయురాలు ఇచ్చిన సూచనలు గుర్తుకొచ్చాయి. "ఉద్యాన వనంలో అంతటా తిరగండి, బాగా ఆడుకొండి కాని ఆకులు, పూలు తెంపకూడదు. అవి వనానికి అందం". అందుకే రూపేశ్ వెంటనే చేయి వెనక్కి తీసుకొన్నాడు పూలవైపు చూశాడు పూలన్ని అనందంతో ఊగుతున్నాయి.

**మూల్యాంకన రుబ్రిక్ :**

| ప్రమాణాలు | శ్రేణి |
|---|---|
| నిర్ధారిత సమయంలో స్పష్టమైన ఉచ్చారణ, సరైన గతి మరియు ఆరోహ, అవరోహణలతో, విరామ చిహ్నాలను పాటిస్తు పఠనం చేయును. | 3 |
| నిర్ధారిత సమయంలో స్పష్టమైన ఉచ్చారణ, సరైన గతి మరియు తనలో మార్పు తెచ్చుకొని పదాలను కలుపుకొని చదువును. | 2 |
| నిర్ధారిత సమయాని కంటే అధిక సమయంలో పదాలు లేదా అక్షరాలు తట్టుకొంటు పఠనం చేయును. | 1 |
| ఒక్క పదము కూడా సరిగా చదువటంలేదు లేదా ఏమియు పలకడం లేదు. | 0 |

**అధ్యయన ఫలితం నం. 4 :** బాల సాహిత్యం లేదా పాఠ్యపుస్తకంలోని పరిచ్ఛేదం చదివి అర్థ చేసుకొనుటకు ప్రయత్నించును. ఇందుకై అధ్యయన ఫలితం నం. 3 లోని పరిచ్ఛేదాన్ని పరిగణించండి.

**ఉపాధ్యాయులకు సూచనలు :**

- విద్యార్థులు కథను చదవటం ఆపినపుడు వారి నుండి కథ కార్డును ప్రక్కకు తీయకండి.
- విద్యార్థులు కథను చదివిన తర్వాత కథపై ఆధారపడిన ఒక్కొక్క ప్రశ్న అడగండి.
- ఒకవేళ విద్యార్థులు 15 సెకనులలో జవాబు చెప్పని యెడల ఆ ప్రశ్నకు 'జవాబివ్వలేదు' అని గుర్తు పెట్టి తదుపరి ప్రశ్నను అడగండి.
- ఒక ప్రశ్నను రెండు సార్లకంటె ఎక్కువ అడగవద్దు. ఒకవేళ విద్యార్థులు నాకు తెలియదు అని చెబితే 0/ తప్పు గుర్తు పెట్టండి.

| ప్రశ్న | శ్రేణి |
|---|---|
| 1) రూపేశ్ వాళ్ళు విహార యాత్రకై ఎక్కడికి వెళ్ళారు? | రాణిబగీచ |
| 2) ఉద్యానవనంలో ఏయే ఆటవస్తువులున్నాయి? | ఉయ్యాల, జారుడు బల్ల |
| 3) ఉద్యానవనం యొక్క అందం దేనితో పెరుగుతుంది? | ఆకులు, పూలు |
| 4) అందమైన పూలను చూడగానే రూపేశ్‌కు ఏమి చేయాలినిపించింది? | పూలను తెంపాలనిపించింది. |
| 5) రూపేశ్ పూవు ఎందుకు తెంపలేదు? | ఉపద్యాయురాలు పూలు తెంపవద్దని సూచన ఇచ్చింది కావున.... |

విద్యార్థులు ఇచ్చిన సరైన జవాబుల సంఖ్య : 5

**మూల్యాంకన రుబ్రిక్ :**

| ప్రమాణాలు | శ్రేణి |
|---|---|
| పరిచ్ఛేదములోని ఆశయానుసారం 4–5 ప్రశ్నలకు సరైన జవాబులు చెప్పును. | 3 |
| పరిచ్ఛేదములోని ఆశయానుసారం 2–3 ప్రశ్నలకు సరైన జవాబులు చెప్పును. | 2 |
| పరిచ్ఛేదములోని ఆశయానుసారం కేవలం ఒకే ప్రశ్నకు సరైన జవాబు చెప్పును. | 1 |
| ఏ ఒక్క ప్రశ్నకు కూడా జవాబు చెప్పలేదు లేదా సరైన జవాబు చెప్పలేదు. | 0 |

**అధ్యయన ఫలితం నం. 5 :** సరియైన పదం/వాక్యాన్నుపయోగించి రాయుటకు ప్రయత్నించును. (సాంప్రదాయక లేఖనం మరియు వేర్వేరు రకాల భావం)

**ఉపాధ్యాయులకు సూచనలు :**

- ఉపాధ్యాయులు చిత్రాల కార్యషీట్‌ను విద్యార్థుల చేతికి ఇవ్వండి. దానిని శ్రద్ధగా పరిశీలించమని చెప్పండి.
- విద్యార్థులను చిత్రాన్ని పరిశీలించుటకు అలాగే వాక్యాలను కలుపుటకు గరిష్ఠంగా ఒక నిమిషం సమయం ఇవ్వండి.
- పరిశీలించిన తర్వాత నాలుగైదు వాక్యాలు రాయమని చెప్పండి.



**మూల్యాంకన రుబిక్ :**

| ప్రమాణాలు | శ్రేణి |
|---|---|
| చిత్రాన్ని పరిశీలించిన తర్వాత 4–5 వాక్యాలు సరైన విరామ చిహ్నాలతో రాయును. | 3 |
| చిత్రాన్ని పరిశీలించిన తర్వాత 2–3 వాక్యాలు సరైన విరామ చిహ్నాలతో రాయును. | 2 |
| చిత్రాన్ని పరిశీలించిన తర్వాత కేవలం ఒకే వాక్యం సరిగా రాయును. విరామ చిహ్నాలు ఉపయోగించ లేదు. | 1 |
| ఒక వాక్యం కూడా రాయలేదు. | 0 |

❑❑❑